TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 218 | బుధవారం 27 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

## సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం




**ఢిల్లీ :** మన దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్ ప్రాంగణంలోని సెంట్రల్ హాల్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సహా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిదని కొనియాడారు. "దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు. 75 ఏళ్ల క్రితం ఇదేరోజున రాజ్యాంగం ఆమోదం పొందింది. ఇది మన పవిత్ర గ్రంథం. ప్రజాస్వామ్య, గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగ రూపకల్పన జరిగింది. రాజ్యాంగానికి రాజేంద్ర ప్రసాద్, అంబేడ్కర్ మార్గనిర్దేశం చేశారు. ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపర్చారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి. మన రాజ్యాంగం సజీవ, ప్రగతిశీల పత్రం. దీన్ని ఆధారంగా చేసుకొని సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించగలిగాం" అని ముర్ము ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్లపై చట్టం గురించి రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారిత నవ శకాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించి 15 మంది నారీమణుల సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రసంగం అనంతరం సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం చేశారు. అంతకుముందు రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75 వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే.. మనం సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్యానించారు. గందరగోళం సృష్టించడాన్ని ఒక వ్యూహంగా అమలు చేస్తే.. ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. నిర్మాణాత్మక చర్చలు ప్రజాస్వామ్య దేవాలయాల పవిత్రతను పెంపొందిస్తాయని అభిప్రాయ పడ్డారు. అంతకుముందు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభోపన్యాసం చేశారు.

# ఏపీకి భారీ వర్ష సూచన



**విశాఖ:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా పయనిస్తోంది. ట్రింకోమలికి ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకు 800 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇది.. ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలపడి రేపటికి తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండ్రోజుల్లో శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు వైపు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభావంతో 5 రోజుల్లో రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. రానున్న 24 గంటల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో, రానున్న 48 గంటల్లో అన్నమయ్య, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో, ఈనెల 30 నుంచి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో అధికారులు ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

## హార్డ్ వర్క్ వద్దు స్మార్ట్ వర్క్ చేయండి



**అమరావతి:** ఉద్యోగులు హార్డ్ వర్క్ చేయొద్దు.. స్మార్ట్ వర్క్ చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు సూచించారు. రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రభుత్వ ఉద్యో గులు, అధికారులతో మాట్లాడుతూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసేవారు. ప్రస్తుతం.. ఆధునిక సాంకేతికత అప్‌డేట్ అవుతోన్న కారణంగా ఆ అవసరం లేదని సీఎం అన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ఉద్యోగులెవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు ఈ ప్రభుత్వ విధానం అని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు సహా ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తాను కూడా సచివాలయం నుంచి సాయంత్రం 6 గంటలకే ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నానని సీఎం పేర్కొన్నారు.



## మహా కుంభమేళాలో తొలిసారి రోబోలు..

**ఢిల్లీ :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహా కుంభమేళా వచ్చే ఏడాది జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈక్రమంలో కుంభమేళాలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటుచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతోపాటు 200 అగ్నిమాపక కమాండోలను సైతం ఉంచనున్నట్లు తెలిపారు. ఈమేరకు అడిషనల్ డైరెక్టర్ జనరల్ పద్మజా చౌహాన్ మీడియాకు వివరాలు వెల్లడించారు. 'అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోలేని ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగిస్తాం. ఇది ఒక్కొక్కటి 20 నుంచి 25 కిలోల బరువుంటుంది. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయి. దీంతోపాటు 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ తరహాలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న ఎస్‌టీఆర్‌జీని ప్రారంభించాం. ఈ యూనిట్‌లో ఎన్‌డీఆర్ఎఫ్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) హైదరాబాద్‌లో శిక్షణ పొందిన 200 మంది సిబ్బంది ఉన్నారు. వారు జాతర సమయంలో హై రిస్క్ జోన్‌లలో మోహరిస్తారు' అని పేర్కొన్నారు. అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళాకు రూ.6 కోట్లు కేటాయించగా.. ప్రస్తుతం దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

## జనవరి 10 నుంచి 19 వరకు.. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం



**తిరుమల :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు పది రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. ఈ సమయంలో వీఐపీ ప్రొటో కాల్ దర్శనాలు మినహా చంటిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగు లు, ఆర్మీ, ఎన్ఆర్ఐల దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమ వారం సమావే శమైన ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్షించారు.

## కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్‌తో పవన్ భేటీ



**ఢిల్లీ:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి కొన్ని అంశాలు ప్రస్తావించినట్లు పవన్ పేర్కొన్నారు. టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక వర్సిటీ వంటి 7 అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. వీటికి గజేంద్ర షెకావత్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో పవన్ సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు.

TELUGU NEWS TIMES
తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక
బుధవారం 27 నవంబరు 2024

## సీఎం పదవికి శిందే రాజీనామా



**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఏక్‌నాథ్ శిందే తన పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. మహారాష్ట్రలోని 14వ అసెంబ్లీ పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మరోవైపు తదుపరి సీఎంపై స్పష్టత వచ్చేంతవరకు ఆపధర్మ ముఖ్య మంత్రిగా శిందే వ్యవహరించనున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గాను 234 స్థానాలతో మహాయుతి కూటమి ఘన విజయం అందుకుంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) 48 సీట్లకే పరిమితమైంది. ఈనేపథ్యంలో భాజపా నుంచే ముఖ్యమంత్రి అభ్యర్థి ఉండాలని ఆ పార్టీ అధిష్ఠానం అంటుండగా.. ఏక్‌నాథ్ శిందేనే కొనసాగించాలని శివసేన పట్టుబడుతుంది. దీంతో సీఎం బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే దానిపై స్పష్టత కొరవడింది.

## న్యాయవ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషించదు

**ఢిల్లీ :** న్యాయవ్యవస్థ అసెంబ్లీ, పార్లమెంట్‌లలో ప్రతిపక్షాల పాత్ర పోషించాలని భావించ కూడదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్ర చూడ్ వ్యాఖ్యానించారు. ఓ ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈవిషయాన్ని వెల్లడించారు. ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడు తూ.. న్యాయవ్యవస్థ పాత్రను ప్రతిపక్షాలు భుజాన వేసుకొన్నాయన్నారు. ఈనేపథ్యంలో చంద్రచూడ్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. "నేను ఈ వివాదంలో ప్రతిపక్ష నేతలతో స్వరం కలపాలనుకోవడం లేదు. ఎందుకంటే ఆ విషయం మాట్లాడేందుకు నేను ఇక్కడికి రాలేదు. ఒక్క విషయం చెప్పదల్చుకొన్నాను. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రతిపక్షాల పాత్రను న్యాయవ్యవస్థ పోషించాలని ప్రజలు భావించకూడదు. శాసనవ్యవస్థలో న్యాయవ్యవస్థ ప్రతిక్షంలా ఉండాలనేదే తప్పుడు భావన. మేము ఇక్కడ ఉన్నది చట్టాలను సమీక్షించడానికే. కార్యనిర్వాహక వర్గం చర్యలు చట్టాలకు లోబడి ఉన్నాయో, లేదో సమీక్షించే బాధ్యతలను మేం నిర్వహిస్తున్నాం. రాజకీయ ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్యంలో ఓ ప్రత్యేక స్థానం ఉంది. ప్రజలు ఏం చేస్తున్నారంటే.. న్యాయ వ్యవస్థలను వాడుకొంటున్నారు. దాని భుజాల మీద నుంచి తుపాకీ కాలుస్తున్నారు. కోర్టులను రాజకీయ ప్రతిపక్షాల కేంద్రంగా మారుస్తున్నారు" అని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఇటీవల ఓ సందర్భంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ "మేమే ఒంటరిగా మీడియా, దర్యాప్తు సంస్థల, న్యాయవ్యవస్థల పాత్రను పోషిస్తున్నాం. ఇది భారత్‌కు సంబంధించిన నిజం" అని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో న్యాయ మూర్తులు కలిసినప్పుడు సోషల్ మీడియాలో జరిగే చర్చపై చంద్రచూడ్ స్పందించారు. సాధారణంగా అధికారిక సమావేశాల్లో ప్రతిపక్ష, ప్రభుత్వ నేతలతో కలిసినప్పుడు కొద్దిసేపు పిచ్చాపాటి ముచ్చట్లు సహజమన్నారు.


## విజయ్‌పాల్ అరెస్టు



**ఒంగోలు:** మాజీ ఎంపీ, మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌పాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. విజయ్‌పాల్ మంగళవారం ఉదయం ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుంచి విచారించిన పోలీసులు రాత్రి 7గంటల సమయంలో అరెస్టు చేశారు. రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ హింస కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విజయ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన ఇవాళ ప్రకాశం జిల్లా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. సుదీర్ఘ విచారణ తర్వాత అరెస్టు చేసినట్టు ఎస్పీ దామోదర్ అధికారికంగా ప్రకటించారు. విజయ్‌పాల్ రిమాండ్ రిపోర్టును సైతం పోలీసులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆయన్ను ఇవాళ రాత్రి ఒంగోలు ఎస్పీ కార్యాలయం లోనే ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం గుంటూరుకు తరలించనున్నారు.

**ఏం జరిగిందంటే? :** 2021లో అప్పటి ముఖ్య మంత్రి జగన్‌పై రఘురామకృష్ణరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రఘురామ నివాసం నుంచి ఆయన్ను బలవంతంగా గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. ఆ రోజు రాత్రి కస్టడీలో తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హత్యాయత్నానికి పాల్పడ్డారని రఘురామ ఈ ఏడాది జూలై 11న గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఎం జగన్‌తో పాటు నాటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్, నిఘా విభాగం అధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్, జీజీహెచ్ సూపరిం టెండెంట్ ప్రభావతి తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న విజయ్‌పాల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో అక్టోబరు 1న ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు చర్యలు తీసుకోవద్దని సూచించింది. సోమవారం ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం... ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్టుపై స్పందించిన భారత్



ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మ చారిను బంగ్లాదేశ్‌లో అరెస్టు చేయడంపై భారత్ స్పందించింది. ఆయన్ను అరెస్టు చేసి అరెస్టు, బెయిల్ నిరాకరించడంపై భారత విదేశాంగశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని తెలిపింది. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు.

బంగ్లాదేశ్‌లో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూపుల దాడులకు తెగబడుతున్నాయని.. ఈ క్రమంలోనే తాజాగా ఘటన జరగడంపై ఆందోళనకరమని విదేశాంగ శాఖ పేర్కొంది. మైనార్టీల ఇళ్లలో దోపిడీ, వ్యాపార సంస్థల్లో విధ్వంసం, దేవాలయాలను అపవిత్రం చేయడం వంటి దుశ్చర్యలు చోటుచేసుకున్నాయని తెలిపింది. ఇలాంటి దుర్మార్గాలకు కారణమైన వారిని కాకుండా.. శాంతియుత సమావేశాల ద్వారా న్యాయబద్ధమైన డిమాండ్‌ల కోసం పనిచేస్తున్న వారిపై అభియోగాలు మోపడం దురదృష్టకరమని పేర్కొంది. కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్టు విషయం లో జోక్యం చేసుకొని, ఆయన్ను విడిపించాలని ఇస్కాన్ ఆలయ అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. 'ఇస్కాన్‌కు చెందిన కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లోని ఢాకా పోలీసులు అరెస్టు చేశారనే వార్తలను మేము చూశాం. అక్కడి అధికారులు ఇస్కాన్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి.. మాది శాంతి, ప్రేమగల భక్తి ఉద్యమం అని తెలపాలి. కృష్ణదాస్‌ను వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని ఇస్కాన్ 'ఎక్స్'లో పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం.. ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనకు దిగాయి.

## సోషల్ మీడియా కార్యకర్తలపై పెరిగిన వేధింపులు

**తాడేపల్లి:** ఏపీలో సోషల్ మీడియా యాక్టివిస్టులపై పోలీసుల వేధింపులు ఆగడం లేదు. సోషల్‌మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నవారిని టార్గెట్ చేసి మరీ భారీగా అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇప్పటికే ఒక్కొక్కరిపై పది నుంచి ఇరవైకి పైగా అక్రమ కేసులు నమోదు చేశారు. సజ్జల భార్గవ్‌పై11, అర్జున్ రెడ్డి మీద 11,వర్రా రవీంద్రరెడ్డిపై 21, ఇంటూరి రవికిరణ్ మీద16,పెద్దిరెడ్డి సుధారాణిపై 10,వెంకటరమణారెడ్డిపై 10 కేసులు పెట్టారు. ఇవి కాకుండా చంద్రబాబు సర్కారు రహస్యంగా మరికొన్ని కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కేసులు నమోదైనవారిలో ఎవరైనా హైకోర్టులో హెబియస్ కార్పస్,క్వాష్, ముందస్తు బెయిల్ పిటి షన్లు వేస్తే వారిని పోలీసులు మరింతగా టార్గెట్ చేస్తున్నారు. రాష్ట్రంలో భావ ప్రకటన స్వేచ్ఛ,వాక్ స్వాతంత్రం అసలే కనిపించడం లేదని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడుతున్నారు.

## రాజ్యసభ ఉప ఎన్నికలు..

### కూటమి ఖాతాలోకి 3 స్థానాలు?

ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఉప ఎన్నికల సందడి మొదలైంది. వైకాపా సభ్యులు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య రాజీ నామాలతో ఖాళీ అయిన 3 స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. వైకాపాకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలన్నా కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైకాపా సంఖ్యాబలం 11 మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం ఉప ఎన్నిక జరగనున్న 3 స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం దాదాపు ఖాయమైంది. అయితే, ఈ 3 స్థానాలను తెదేపా తీసుకుంటుందా? భాగస్వామ్య పక్షాలైన భాజపా, జనసేనకు కూడా అవకాశం ఇస్తుందా? అనేదానిపై చర్చ జరుగుతోంది.

**11 స్థానాల నుంచి పతనం దిశగా వైకాపా..** రాజ్యసభలో మొత్తం 11 స్థానాలను కైవసం చేసుకున్న వైకాపా పతనం మొదలైంది. 2019లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక 2020, 2022, 2024 ఫిబ్రవరిల్లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కలిపి మొత్తం 11 స్థానాలను దక్కించుకుంది. అయితే మొన్నటి సాధారణ ఎన్నికల్లో వైకాపాకు ఘోర పరాభవం పాలైంది. ఆ తర్వాత 100 రోజుల్లోనే జగన్ పార్టీ రాజ్యసభలో మూడు స్థానాలను కోల్పోయింది. ప్రస్తుతం రాజ్యసభలో తెదేపా సభ్యుడు ఒక్కరు కూడా లేరు. తాజా ఉప ఎన్నికల తర్వాత తెదేపా సభ్యులు రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

## ఉగ్రవాదానికి భారత్ దీటుగా బదులిస్తుంది : ప్రధాని మోదీ హెచ్చరిక



**ఢిల్లీ:** ఉగ్రవాదానికి భారత్ దీటుగా బదులిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "రాజ్యాంగమే మనకు మార్గదర్శి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లయింది. భారత రాజ్యాంగం కాల పరీక్షకు నిలిచింది. రాజ్యాంగం అంటే కేవలం పత్రం కాదు.. ప్రజాస్వామ్య దీపిక. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా" అన్నారు. "జమ్మూకశ్మీర్‌లో ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది. తొలిసారి అక్కడ రాజ్యాంగ దినోత్సవాన్ని చేసుకుంటున్నాం. దేశం ముందు అనే భావన అనేక శతాబ్దాల పాటు రాజ్యాంగాన్ని సజీవంగా ఉంచుతుంది. ముంబయి మారణ హెూమం దుర్ఘటన ఇదే రోజు జరిగింది.. ఆ విషాద ఘటనలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తున్నా" అని అన్నారు.



TELUGU NEWS TIMES
తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక



# హైదరాబాద్, చెన్నైలలో నథింగ్ ఇండియా సర్వీస్ నెట్‌వర్క్

**విల్లివాకం న్యూస్:** హైదరాబాద్ మరియు చెన్నైలలో కొత్త ఎక్స్‌క్లూజివ్ సర్వీస్ సెంటర్‌లతో మా సర్వీస్ నెట్‌వర్క్‌ను విస్తరించడం మాకు చాలా ఆనందంగా ఉందని నథింగ్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ప్రణయ్ రావు అన్నారు. హైదరాబాద్ ప్రత్యేక సేవా కేంద్రం నవంబర్ 25న, చెన్నై నవంబర్ 26న ప్రారంభించబడిందన్నారు. భారత మార్కెట్లో తాము వేగంగా అభివృద్ధి చెందుతున్నందున అసాధారణ మైన కస్టమర్ సేవ మరియు మద్దతును అందించ డంలో మా నిబద్ధతను ఈ విస్తరణ నొక్కి చెబుతుం దన్నారు. మా కొత్త కేంద్రాలు, ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మా ప్రస్తుత ప్రత్యేక సేవా కేంద్రాలతో పాటు, మా కస్టమర్‌లు ఉత్తమమైన వాటిని అందుకునేలా చూస్తాయని, కంపెనీ 5 మల్టీ-బ్రాండ్ సర్వీస్ సెంటర్‌లలో ప్రాధాన్యత కలిగిన ప్రత్యేకమైన సర్వీస్ డెస్క్‌లను కలిగి ఉంటుందన్నారు. కోల్‌కతా, గుర్గావ్, కొచ్చిన్, అహ్మదాబాద్ మరియు లక్నోలలో ప్రాధాన్యతా డెస్క్‌లు పనిచేస్తున్నాయని, మరియు మరో 20 కొత్త ప్రాధాన్యతా డెస్క్‌లు త్వరలో రాను



న్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాలు వినియోగదారులకు అత్యున్నత స్థాయి సేవలను అందిస్తాయన్నారు. ఇందులో శ్రేయా చౌదరి, సీనియర్ మేనేజర్, పిఆర్, నథింగ్ ఇండియా పాల్గొన్నారు.





# తప్పుంటే ఇసైవాణిపై చర్యలు

**విల్లివాకం న్యూస్:** శబరిమలై అయ్యప్పన్‌ను కించపరిచేలా గానా పాట పాడిన గాయని ఇసైవాణిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ధర్మాదాయ శాఖ చర్యలు తీసుకుంటుందా..? అని మంత్రి శేఖర్ బాబును విలేకరులు ప్రశ్నించగా ఆయన బదులిస్తూ.. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతి ఒక్కరికీ అన్నింటికీ ప్రాతిపదికన పాలన సాగిస్తున్నారు. ఏ మతానికి చెందిన వారైనా ఇతర మతాలను కించపరిచేలా ముఖ్యమంత్రి చేయరు. ఇసైవాణిపై ఫిర్యాదు చేసినట్లు పత్రికల ద్వారా తెలిసింది. దీని గురించి న్యాయ నిపుణులతో ఖచ్చితంగా చర్చిద్దాము. మరియు ఏదైనా తప్పు ఉంటే, నేను ఖచ్చితంగా ఉంటాను." ఈ ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

# విరుగంపాక్కం కాలువ పరిశీలన

**విల్లివాకం న్యూస్:** చెన్నైకి 830 కి.మీ. దూరంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. దీంతో చెన్నైతోపాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వర్షపు నీరు చేరడంతో వాహనాలు రోడ్డుపై నిదానంగా ప్రయాణిస్తున్నాయి. ఈ పరిస్థితిలో, చెన్నైలో భారీ వర్షం కురుస్తున్న సమయంలో, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, చెన్నైలోని అరుంబాక్కం ప్రాంతంలోని విరుగంపాక్కం కాలువను పరిశీలించారు. అరుంబాక్కం పరిసర ప్రాంతాల్లో వర్షం నష్టంపై ఉదయనిధి స్టాలిన్ ఆరా తీశారు.



# సహాయక శిబిరాల్లో సిద్ధంగా సౌకర్యాలు : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** తమిళనాడులో ఈశాన్య రుతుపవనాల వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ బుధవారం తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో తమిళనాడులో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని సమాచారం. ఈ సందర్భంగా తుపాను హెచ్చరికలపై ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆరు జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, వరద నీరు నిలిచినా పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక శిబిరాల్లో అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజలను ముందస్తుగా సహాయక శిబిరాలకు తీసుకెళ్లడంతోపాటు పలు సూచనలు చేశారు.

# ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో అవగాహన ఒప్పందం



**విల్లివాకం న్యూస్:** తమిళనాడుకు పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ప్రముఖ పారిశ్రామిక సంస్థల ఉన్నతాధికారులతో సమావేశమవుతున్నారు. ఇప్పటివరకు, తమిళనాడులో అనేక కోట్ల రూపాయల వ్యాపారాన్ని ప్రారంభించేందుకు ట్రిలియన్‌తో సహా వివిధ కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకున్నాయి. ఇలాఉండగా, జేబీఎల్‌తో తమిళనాడులో 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, తిరుచ్చిలో ఉన్న జెబిఎల్ యొక్క ఫ్యాక్టరీ ద్వారా 5000 మందికి ఉపాధి లభిస్తుందని నివేదించబడింది. అదేవిధంగా కాంచీపురంలో రాక్‌వెల్ ఆటోమేషన్ రూ.666 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

# మరైమలై అడిగలార్ మనవరాలికి రూ.లక్ష

**గిండి న్యూస్:** ఎ.డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఒక ప్రకటనలో...... ప్రముఖ తమిళ పండితుడు, 'తమిళ తంధై' అడిమలై అడిగలార్ మనవరాలు, పట్టభద్రురాలైన లలిత తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి తంజావూరు, కీల్వాసల్, డబీర్‌కుళం ప్రాంతంలో అద్దె ఇంట్లో ఉంటూ చాలా కష్టాలతో జీవిస్తున్నట్లు సమాచారం. ఇంటి అద్దె చెల్లించడానికి కూడా సరిపడా ఆదాయం లేకుండా పోయింది.ఎ.డి.ఎం.కె. అధికారంలో ఉన్నా, ప్రతి



పక్షంలో ఉన్నా పేద, సామాన్య ప్రజల సంక్షేమం పట్ల ఎంతో శ్రద్ధతో పనిచేయడం మహాద్భుతం. ఆ విధంగా తమిళ్ తంధై తిరమామలై అడికలర్ మనవరాలు లలిత కుటుంబానికి ఎ.డి.ఎం.కె. కుటుంబ సంక్షేమ ఆర్థిక సహాయంగా రూ.లక్ష అందించబడుతుందని తరపున నేను దీని ద్వారా తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# విసిల నియామకాలను అడ్డుకుంటున్న గవర్నర్



**అన్నానగర్ న్యూస్:** మదురై ప్రభుత్వ మీనాక్షి ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ప్రారంభోత్సవాన్ని ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెలియాన్ జెండా ఊపి ప్రారంభించారు. గతంలో కళాశాల అధ్యాపకులకు బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. అప్పుడు ఆయన మాట్లాడుతూ...... తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరానికి ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ మరియు వివిధ సాంకేతిక కళాశాలల అధ్యాపకులకు బదిలీల శాఖ ద్వారా పారదర్శకంగా ప్రజా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.దీని ఆధారంగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న 377 మంది ఉపాధ్యాయుల అర్జీల్లో అర్హులైన 198 మందికి బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. అదేవిధంగా సాంకేతిక కళాశాలలో పనిచేస్తున్న 285 మంది అర్జీలను స్వీకరించి నేడు 93 అర్హులైన పోస్టులకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా పారదర్శకతతో వ్యవహరిస్తూ ఉపాధ్యాయుల డిమాండ్లను అంగీకరిస్తోంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకంలో గవర్నర్ ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలిసిందే.రాష్ట్ర హక్కులు, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి జాగ్రత్తపడుతున్నారు. అలాగే ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో మాకు సలహాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్వరలో ఉపకులపతిని నియమిస్తామన్నారు. ఆ పని త్వరలో పూర్తవుతుందని తెలిపారు.

# ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలకు షెడ్యూల్

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు, ఒడిశా, బెంగాల్, హరియాణా రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10ని తుది గడువుగా ఈసీ నిర్ణయించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ అవకాశం కల్పించింది. డిసెంబర్ 20న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.. అదే రోజు 5 గంటల నుంచి లెక్కింపు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యల రాజీనామాతో ఉప ఎన్నికల అనివార్యం అయింది.





# ఆహ్లాదకరంగా కార్తీక మాస వనభోజనాలు



**విల్లివాకం న్యూస్:** పవిత్ర కార్తీక మాస ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకుని టీ.నగర్ లేడీస్ క్లబ్ సభ్యులందరూ వనభోజనం లాంటి ఒక చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు స్థానిక టీ.నగర్ లోని దక్షిణ భారత హిందీ ప్రచార సభ దగ్గరలోనున్న ఊరా సరస్వతి అపార్ట్మెంట్స్ లో నివసిస్తున్న టి.లలిత సుధాకర్ దంపతుల గృహం వేదికయింది. ఈ దంపతుల ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు, తులసి చెట్లకి మహిళలందరూ ఉత్సాహంగా విశేష పూజలు నిర్వహించారు. కార్తీక దామోదరుని, అమ్మవార్లను స్తుతించి తులసి ఉసిరి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అలంకారములతో వివిధ స్తోత్ర పఠనములు జరిగాయి. లేడీస్ క్లబ్ సభ్యులు లలితా సుధాకర్ దంపతులతో పాటు దామెర్ల పద్మ, దామెర్ల సరస్వతి, ఉమా, శైలజ, తెలుగు తరుణి అధ్యక్షురాలు రమణి, విజయ, ఉష, సుశీల, రమాదేవి, శ్యామల, వసుంధర, ఉండవల్లి జయశ్రీ, రాజేశ్వరితో సహా పలువురు మహిళలు ఆనంద సంబరంతో పాల్గొన్నారు. ఆ తర్వాత హౌసీ, పాసింగ్ బాల్ వంటి ఆటలు, పాటలతో కోలాహలంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ముందుగా వెల్కమ్ డ్రింక్‌తో ప్రారంభమైన ఈ సమావేశం చివరగా తేనేటితో ముగిసింది. అందరూ సభ్యులు కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు లలితా సుధాకర్ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.





# అగర్వాల్స్ ఆసుపత్రి అద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**వేలూరు న్యూస్:** అగర్వాల్స్ ఆసుపత్రి అద్వర్యంలో డిసెంబర్ 31 వతేది వరకు ఉచిత కంటి వైద్య శిబిరంనిర్వహిస్తున్నట్లు వీటిని వేలూరు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేకార్తికేయన్ అన్నారు. వేలూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిని ఆయన జ్యోతి 'ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్అగర్వాల్స్ ఆసుపత్రి వేలూరు మెడికల్ సర్వీసెస్ జోనల్ హెడ్ డాక్టర్ కళాదేవి మాట్లాడుతూ మారోగులకు అత్యుత్తమ కంటి సంరక్షణ సేవలను అందజేయడానికి మా ఆసుపత్రి అధిక నాణ్యతగల వైద్య సంరక్షణను అందజేయడంలో తిరుగులేని నిబద్ధతను కలిగి ఉందన్నారు. అదే విధంగా ఫార్మసెస్టు, లేబోరేటరీ టెక్నిషియన్లో రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆసుపత్రి రీజనల్ హెడ్ డాక్టర్ ఐజాక్ అబ్రహాంరాయ్ మాట్లాడుతూ కంటి సంరక్షణలో ప్రపంచ స్థాయి సమగ్ర సేవలను అందజేయడానికి ఆధునిక సాంకేతికతతోత కూడిన అత్యంత అర్హత కలిగిన వైద్యులు, పారామెడికల్స్, ఇతర సహాయ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం తమ వద్ద ఉన్నట్లు తెలిపారు. వేలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, ఆసుపత్రి నిర్వహకులు, వైద్య సిబ్బంది. పాల్గొన్నారు.

# స్టాలిన్‌ను ఖండిస్తూ పిఎంకె ఆందోళన



**అన్నానగర్ న్యూస్:** పామాకా వ్యవస్థాపకుడు అన్బుమని రాందాస్ చేసిన ప్రకటనపై సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ బదులిచ్చారు. దీంతో రెచ్చిపోయిన పామాకా నిర్వాహకులు వివిధ ప్రాంతాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా సేలంలో రోడ్డు దిగ్బంధంలో పాల్గొనేందుకు ప్రయత్నించిన పామాకా నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అదేవిధంగా కళ్లరకురిచ్చిలో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపిన పామాకా నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేసి ప్రైవేట్ కల్యాణమండపంలో ఉంచారు.వేలూరు జిల్లా సతువాచారి కలెక్టరేట్ ఎదుట 50 మందికి పైగా పామాక నిరసనకారులు నిరసన తెలిపారు. నిరసనకు అనుమతి నిరాకరించిన పోలీసులతో వాగ్వాదం తర్వాత అందరినీ అరెస్టు చేశారు.కడలూరు, చిదంబరంలో ఆందోళనకారులను అరెస్టు చేసేందుకు పోలీసులు వచ్చారు. ఆ సమయంలో పామాకా వర్గీయులు రోడ్డు దిగ్బంధంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వాగ్వాదం, తోపులాట జరిగింది.కాంచీపురంలో నిరసన తెలుపుతున్న 100 మందికి పైగా పామాకా నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ భారీ సంఖ్యలో పోలీసులు గుమిగూడడంతో తోపులాట జరిగింది.




# 'బెంగాల్' తుఫాన్ అలర్ట్ : తమిళనాడులో భారీ వర్షాలు



**అన్నానగర్ న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇవాళ ఉదయం తీవ్ర అల్పపీడనంగా మారింది. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ తీవ్ర అల్పపీడనం రేపు తుఫానుగా మారనుంది. సౌదీ అరేబియా ఈ తుఫానుకు 'బెంగాల్' అనే పేరు ఇచ్చింది.

**తుఫాన్ ప్రభావం:** తమిళనాడు వైపు కదులుతున్న ఈ తుఫాను తీరం దాటే వరకు బలహీనపడి తిరిగి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశముంది. చెన్నై మరియు పుదుచ్చేరి మధ్య తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**వర్షాల ముప్పు:** ఈ తుఫాన్ ప్రభావంతో తమిళనాడు డెల్టా జిల్లాల్లో నేటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లో వచ్చే నాలుగు రోజుల్లో అతి భారీ వర్షాలు పడతాయని హెచ్చరికలు వెలువడుతున్నాయి. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**తీర ప్రాంతాల వారికీ హెచ్చరికలు:** తుఫాన్ ప్రభావం తీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందనే అంచనాలతో, చేపల వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచనలు అందిస్తున్నారు. ఈ తుఫాన్, తమిళనాడు ప్రాంతాల్లో కురిపించే భారీ వర్షాలు మరియు దాని ప్రభావం గురించి మరింత సమాచారం కోసం ప్రజలు వాతావరణ శాఖ అధికారిక ప్రకటనలను పర్యవేక్షించాల్సి ఉంటుంది.

